మాధవరావు ఈ మూడు నెలల సర్వీసులో కనీసం ముప్ఫయి సార్లయినా ఆఫీసులో కునుకు తీసినా మూడుసార్లే హెడ్ గుమస్తా సుదర్శనం కంటపడ్డాడు.

రెండుసార్లు క్షమించినవాడు ఈ రోజు అట్టహాసంగా అరచి మరీ ఆఫీసరు యెదరగా నిలబెట్టాడు.

ఆఫీసరు అన్నారావు వానిపై అరచేబదులు దరహాసంచేసి—

"ఏం? నిన్న రాత్రి ఉద్యోగ విజయాల్లో వేషం వేశావా? హార్మనీ వాయించావా?" "ఒకరు కట్టున్న యింటిని కాపలా కాసాను సార్." "పగలు నిద్రపోయి. రాత్రుళ్ళు మెలుకువ వుండి రెండు విధాలుగా ఆర్జిస్తున్నా

# సలకరాష్ట్రు

బలివాడ కాంతారావు



వన్నమాట" సుదర్శనం బొమలాడించి మరీ అందుకున్నాడు.

"పగలు ఆర్జించడానికి యీ పని చూపించినవారి రుణం రాత్రి కాపలాకాసి తీర్చుకుంటున్నాను సార్" అంతే.

"మా ఆఫీసరుగారు యిల్లు కట్టడంలేదే"

"ఇద్దరు కనికరించారు కాబట్టే నేను యీ ఆఫీసులో చేరాను."

ఇంకేదో చెప్పబోతుంటే "సుదర్శనం గారూ వీడి సంగతేమిటో నేను చూస్తాను. మీరు వెళ్ళండి" అన్నాడు అన్నారావు.

"అటుచూడు మాధవరావు. ఇదరు కనికరించారన్నావు. ఎవరా యిద్దరు?"

మాధవరావుకు గడచిన గడ్డు రోజులు గుర్తుకు రావటంవలన వెంటనే మాట్లాడలేకపోయాడు.

"ఫరవాలేదు చెప్పు."

"బతుకు ఎడారిలో చిక్కుకుని, పెళ్ళాం పిల్లలతో ఆకలి యెండకు అల్లల్లాడ పోతున్న రోజుల్లో

"ఇలా మాట్లాడేవాడికి బంట్రోతుగా చేరే ఖర్మ వచ్చిందని" అన్నారావు అనుకుని చిన్న నవ్వుతో "కానీ చెప్పు....ఆ రోజుల్లో యేమైంది?"

"ఆకాశంలో నల్ల మేఘంలా....ఆరేళ్ళ ఓర్పుతో ఆగాక – ఎంప్లాయిమెంట్ యెక్ఛేంజినించి పిలుపు వచ్చింది. నల్ల మేఘం కనిపించినంత మాత్రాన వర్షం కురుస్తుందా? ఆ వర్షం కురిసినా నా దగ్గర రాలుతుందా? అందుకే రెండు కొండల్లా నిలుచున్న యిద్దరు ఘరానా మనుష్లని కలుసుకుని బ్రతిమాలి మీతో సిఫారసు చెయ్యించుకున్నాను"

"ఒక కొండ చాలదా?"

"ఒక కొండను తప్పించుకున్న మేఘం ఇంకో కొండను తప్పించుకోలేదన్న ఆశతో...."

"ఇద్దరూ ఒప్పుకున్నారా?"

"ఆఁ నా అదృష్టంకొద్దీ నా పెళ్ళం పిల్లల రాత బాగుండబట్టే ఇద్దరూ ఒప్పుకున్నారు."

"లంచం అడగలేదా?"

"ఒక బాబు అన్నాడు– మాధవరావ్ నా సంగతి నీకు తెలీదు. ఏ పూటా నా ఇంట్లో ఒక భోజనం విలువ ఐదు రూపాయలకు తక్కువ వుండదు. నా స్వంత బావమరది వచ్చినా వాడివల్ల నాకు ఐదు రూపాయలకు మించిన లాభంలేకపోతే. భోజనం పెట్టకుండా వదిలించుకుంటాను నీ దగ్గర పైసా లేదని తెలుసు కాని మాటకు కట్టుబడే మంచి ఉందని విన్నాను. ఇప్పుడు నా పాదాలమీద పడినవాడివి.... ఉద్యోగం అయ్యాక కూడా పడతావా? అంటె పడ్తానని ప్రమాణం చేశాను."

"నువ్వు వుద్యోగంలో చేరాకే కొండబాబు మూడో ఇల్లు కట్టడం మొదలు పెట్టాడు కదూ?"

"ఎంతా నాకు రాత్రుళ్ళు అప్పచెప్పి కొండబాబుగారు వెళిపోతారు సార్. నమ్మిన చోట నిద్రపోతే నిందపడవలసి వస్తుంది కదండీ."

"నీ విషయం నాతో చెప్పిన యింకో కొండ - గిరిబాబు - అతని క్రింద యే చాకిరీ చెయ్యడానికి ఒప్పుకున్నావు?"

"ఆ బాబు యెప్పుడోగానీ యింట్లో వుండరంట. ఉపన్యాసాలివ్వడానికి తిరుగుతుంటారట. ఇంట్లో పని చెయ్యించేదంతా అమ్మగారేనండీ. నా వుద్యోగం అయ్యాక వాళ్ళు పనివాడ్ని తప్పించారండి. రోజూ ఉదయం, సాయంత్రం అమ్మగారికి నా ముఖం చూపించాలండీ."

"బజారు మోసుకొస్తుంటావా?"

"బజారేకాదండి. తోటపని అవసరమైతే పిల్లలను ఆడించడం."

"ఈ రెండిళ్ళకు వెళ్ళనిరోజంటూ వుందా?"

"వెళ్ళకపోతే యింకేముందా? దగ్గర్లోనే వున్న నా యింటిమీద పడరూ? ఒకనాడు ఆలస్యంగా వెళ్ళే ఆ అమ్మగారు యేమన్నారో తెలుసండీ?"

"ఏమన్నారు?"

"వీడు పెళ్ళం పిల్లలతో రోడ్డుమీద ఆకలితో పడివుంటే మా వారు పిల్చి నెల జీతం వచ్చే ఉద్యోగం యిప్పిస్తే- ఇప్పుడు వీడికళ్ళు .... అని ఆపేసిందండి. నేను యింకెక్కడో డబ్బుకు కక్కుర్తి పడుతున్నానని రెండిళ్ళవారి అభిప్రాయం."

ఇంకేదో చెప్పబోతుంటే అన్నారావు వాడిని ఆపి "చాలు చాలు. ఈ ఆఫీసులో నేను నిద్రపోను. నా క్రిందపని చేసేవాళ్ళు నిద్రపోతే ఒప్పుకోను. మనిషిని బట్టి న్యాయం రంగులు మారుకోదు. నకు నిద్ర పోవాలని వుంటే శెలవు తీసుకుని పరాయిగా యింటిదగ్గర పడుకో...."

"చిత్తం సార్."

"వెళ్ళు."

కొంత సేపయ్యాక ఫైళ్ళు పట్టుకునివచ్చి యిన్ ట్రేలో పెట్టూ "వాళ్ళు నేను మీపని చెయ్యనంటే నన్ను చంపుతారా? అవునూ. కాదూ మధ్య నలిగిపోతూ బాధపడుతున్న వాడిని మీ యెదరగా బయటపడిపోయాను, క్షమించండి" అన్నాడు మాధవరావు.

అన్నారావు కళ్ళద్దాలోకసారి తీసి అలా మాధవరావు వేపు ఓ క్షణం చూసి–

"అందరికీ అన్నిపనులు వూరకనే చేస్తున్నవాడివి– నా పనులెందుకు చెయ్యవని?"

"అయ్యా పోస్టు డొక్కులో వుత్తరం స్వయంగా తమరే వేసుకుంటారుగాని– నన్ను వెయ్యమనరే. మీరేపని చెయ్యమంటే చెయ్యను?"

"అయితే ఈ వేళ నా పని చెయ్యాలి. చెప్పేదా?

ఈ వేళే?

"ఏం? వాళ్ళతో వేగంగా వస్తానని మాట ఇచ్చావా?"

"ఫరవాలేదు"

"వాళ నీ ఇంటిమీద పడరూ?"

"తప్పక పడ్తారు. తమ పని అయ్యాకే వాళ్ళపని చేస్తాను."

"అయితే-ఆఫీసు వదలగానే నీయింటికి వెళ్ళు నా యింటి దగ్గర వుంటాను. మీ ఆవిడతో చెప్పు. వాళ్ళు వసే నా యింటికి రమ్మనిచెప్పు."

మాధవరావు చెప్పినట్లే చేశాడు. చుట్టాలొచ్చారు బజారు తేవటానికి యింకారాలేదని విసిగి చివరకు అప్పుడేవచ్చిన భర్తను గిరిబాబు పెళ్ళాం మాధవరావు యింటికి పంపించింది. అన్నసమయానికి రాలేదని కొండబాబు వచ్చాడు. ఆఫీసరు గారింటికి వెళ్ళిపోయాడనగానే కొండ బాబుకు నమ్మించి ద్రోహం చేశాడని కోపంవచ్చి "వీధిలో అడుక్కున్న వెధవకు ఉద్యోగంలో వెయ్యిస్తే వీడికెంత పొగరెక్కింది?" అని గట్టిగా అరిస్తే దగ్గరలోనున్న గిరిబాబు.

"నేను చెప్పి వాడ్ని ఉద్యోగంలో వెయ్యిస్తే మీరా ఘనత దక్కించుకుంటున్నారు. ఏమిటి సంగతి?"

వీడిది మెట్రిక్ పోయిందా? మెట్రిక్ పాసయినవాళ్ళొస్తే లేదన్నాడు. రాజకీయ నాయకుల సిఫార్సులు బుట్టదాఖలు చేశాడు. కార్లమీద యింటిమీద దాడిచేసిన వాళ్ళకు కాదన్నాడు. డబ్బును విషంలా చూశాడు. ఆ అన్నారావు నా మాటకు విలువ యిచ్చి

ఏసిని ఉద్యోగంలో వేశాడంట్"

"నేను చెప్పగానే తప్పక చేస్తానన్నాడు. చేశాడు. మాటంటే మాటే ..."

"ఎవరి రికమెండేషనువల్ల ఉద్యోగం వచ్చిందో మాధవరావుకు తెలుసు. అందుకే నియింట రోజూ ఒక గంటలో పని తేల్చేసి నా యింట పది గంటలు రాత్రి పెళ్ళాన్ని మరీ కాపలా కాస్తున్నాడు."

"ఆ ఆఫీసరు యింట్లోనే చాకిరీ చేస్తున్నాడట. పదండీ, యిప్పుడే తేల్చేద్దాం" అంటూ గిరిబాబు ముందు నడిచే అతన్ని దాటుకుంటూ కొండబాబు వెర్రెత్తి పరుగెత్తాడు.

డ్రాయింగు రూములో కాలు పెట్టేసరికి యిద్దరూ ఒక్కసారి అదిరిపడ్డారు. మాధవరావు తన ఆఫీసరు ప్రక్కని సోఫాలో కూర్చున్నాడు. అన్నారావుభార్య, కూతురు, కొడుకు ఎదురుగా కుర్చీలపై కూర్చున్నారు.

"కొండబాబుగారూ మీరలా కూర్చోండి గిరిబాబుగారూ మీరిలా కూర్చోండి. పద్మ శారదా, ఈ అసాధారణ అతిథులకు మంచి కాఫీ...." అనగానే కొండబాబుకు లోన కోపం వచ్చినా పైకి నవ్వి- ఇప్పుడే తాగి వచ్చా.... వద్దండీ...." అన్నాడు. ఈ ఇంట్లోతు పెద్దవకు స్వీట్సు పెట్టగా తిని పించిన పళ్ళెరం యింకా టీపాయ్ మీద వుండగా గిరిబాబు పుత్తి కాఫీ తాగటానికి ఒప్పుకుంటాడా?

చిన్న టేబిలుమీద టేపు రికార్డరుపెట్టి "ఈ వేళ నా పని చేసిపెట్టమన్నాను కదా- ఇదే నా పని. పాండవ ఉద్యోగ విజయాల్లో పద్యాలు వరసగా పాడితే రికార్డు చేసుకుంటాను."

"అలా అని మీరు ముందుగా చెప్తే హార్మోనిని ఎవరినైనా అడిగి తెచ్చుకునేవాణ్ణి."

"హార్మోనీకి మించిన గొంతు మీది.... పాడండి..." అంటూ ఒక అరగంట పద్యాలు రికార్డు చేశాక "సరే .... మేము ఊరకనే రాలేదు. నా పనేదైనా ఉంటే చెప్పండి" అన్నారు అన్నారావు.

కొండబాబు యెదురుచూస్తున్న పూర్తిని వెళ్ళిలా ముఖం పెట్టి "ఒక విషయం తెలుసుకోడానికి మీ దగ్గరకు వచ్చాం."

"చెప్పండి"

"ఈ మాధవరావుకు ఉద్యోగంలో నా రికమెండేషన్ మీద వేశారా? లేక గిరిబాబు చెప్తే వేశారా?"

"ఇద్దరూ వచ్చి చెప్పారు. ఇప్పుడా గొడవ దేనికొచ్చింది."

"ఇదేదో తేల్చేయాలి" అన్నాడు గిరిబాబు.

"మీ యిద్దరూ ఈ సంగతి అంతు చూదామని వచ్చినట్లు కనిపిస్తున్నారే.!"

"ఇదేదో తేల్చాలండి. ఏమైతేనేం ఆ మాధవరావుకు నిజం తెలియాలి" మంకా ప్రదటంగా మాటలు విసిరాడు కొండబాబు.

అన్నారావు లేచి ఆ వేళనే ఆఫీసునుంచి తెచ్చిన ఒక ఫైలు ముందుగావున్న టీపాయ్ మీద పెట్టాడు.

"అయ్యా ఇద్దరూ వినండి. మీ వెంట పడినవాళ్ళ తప్పుకుంటున్నారు మీరున్న పెద్దమనుషులు ఇలాంటి ఉద్యోగాల్లో వుండటం కూడా ఒకందుకు మంచిదే. మా అంతరాత్మను గౌరవించాలి. అందుకే మీ యిద్దరి రికమెండేషన్లు విన్నాక ఆనాడు యింటర్వ్యూ చేశాను. మాధవరావు పేరు తెలుసుకున్నాను."

"అయితే ఏ మినిష్టరు చెప్తే వేశారు?" మోటుగా ప్రశ్నించాడు కొండబాబు.

అన్నారావు చిన్న నవ్వు నవ్వాడు. అంతే.

"ఇప్పుడు కాదంటే సరా?" అన్నాడు గిరిబాబు.

"ఆ వేళ మీరన్నట్లు ఎందరెందరో వచ్చి చెప్పారు. మరికొందరు ఫోనో చేశారు. ఇంటర్వ్యూకు వచ్చిన ప్రతి అభ్యర్థి వెనకెదో ఒక సిఫారసు వుంది. మాధవరావుకన్నా ఎక్కువ చదువుకున్న వాళ్ళు, ఇదివరకు ఉద్యోగం చేసినవాళ్ళు. సైన్యం నించి తిరిగి వచ్చినవాళ్ళు. ఇతనికన్నా అర్హత గలిగిన వాళ్ళు ఎందరో వున్నారు. నాకు అలాంటప్పుడు అర్హతలు, రికమెండేషను ప్రధానం కావు."

"ఈ రోజుల్లో యింకేం చూస్తారు? చూడగలరు?"

"మనిషి వ్యక్తిత్వం. ఈ మనిషిలో ఎంత మంచి వుంది? ఆ మంచిని కష్ట కాలంలో బ్రతకడానికి ఎంత సవ్యంగా ఉపయోగించుకుంటున్నాడని చూడటానికి ప్రయత్నించాను."

"ఇంతమందిలో ఈ మాధవరావులోనే మీరెలా చూడగలిగారు?"

"మాధవరావ్ ఉద్యోగంలేక ఇన్నాళ్లూ పెళ్ళాం పిల్లలతో ఎలా బతికావ్" అని ఇంటర్వ్యూలో అడిగాను. నేను పాడుతూ పదిమందికి పాటలు నేర్పానని అన్నాడు. ఒక పద్యం పాడమన్నాను. రాగయుక్తంగా పాడాడు. ఆ రాగం చివరలో గొంతులో ముద్దకట్టిపోయింది. కళ్ళల్లోకి చూశాను. ఆ రాగమే కన్నీరుగా మారిందేమో? పెళ్ళాం పిల్లలను దక్కించుకోడానికి మొన్ననే చివరకు నా హార్మోని కూడా అమ్మేశాను బాబూ, అని వెక్కి వెక్కి యేడుస్తూ చెప్పాడు. ఒక కళాకారుడు తను ఆరాధించే సరస్వతిని అమ్మేశాడంటే - ఉద్యోగానికి యింతకన్నా అర్హత కలిగిన వాడింకెవడున్నాడు? మీ బోడి బఫులు. రికమెండేషన్‌తో మాధవరావు ఉద్యోగంలో చేరలేదు. వాడి విద్యల సంస్కృతి వాడికి ఉద్యోగం యిప్పించింది. ఇక మీరిద్దరూ వెళ్ళవచ్చు."

అంటూ అన్నారావు లేచిపోయాడు. రెండు కొండలూ ప్రవాహంలో కొట్టుకుపోయి రెండు గులకరాళ్ళయ్యాయి. కన్నీరు కారుతున్నా మాధవరావు రెండు కళ్ళూ నవ్వుతున్నాయి. ★

